ఆంధ్రజ్యోతి ప్రవాస

## ఎమ్‌జీఎమ్ఎన్‌టీని సందర్శించిన గాంధీ మనువరాలు



**టెక్సాస్:** మహాత్మ గాంధీ మనువరాలు ఇలా గాంధీ డల్లాస్‌లోని గాంధీ మెమోరియల్ ప్లాజాని ఫిబ్రవరి 13న సందర్శించారు. జాతిపితకు ఆమె ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆమెకు ఎమ్‌జీఎమ్ఎన్‌టీ సెక్రటరీ రావు కాల్వల ఘనస్వాగతం పలికారు. అమెరికాలో అతిపెద్ద గాంధీ మెమోరియల్‌ను నిర్మించిన విధానం, ప్రజల మద్ధతును ఆయన వివరించారు.

అనంతరం.. ఎమ్‌జీఎమ్ఎన్‌టీ చైర్మన్ డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ.. మహాత్మగాంధీ మనువరాలు డల్లాస్‌లోని గాంధీ మెమోరియల్‌ను సందర్శించడం, గాంధీజీకి నివాళులు అర్పించడం చారిత్రక ఘట్టమని వ్యాఖ్యానించారు. సామాజిక కార్యకర్త, నటల్ ఆర్గనైజేషన్ సంస్థ సభ్యురాలు, నటల్ ఇండియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, సౌతాఫ్రికా పార్లమెంట్ సభ్యురాలిగా ఆమె కొనసాగుతున్నారని, గాంధీజీ వారసత్వాన్ని కొనసాగిస్తూ అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న ఇలా గాంధీని ఆయన ప్రశంసించారు. సుశీల, మణిలాల్ గాంధీల కూతురైన ఇలా గాంధీ కుటుంబ సభ్యులతో సౌతాఫ్రికాలోని దర్బన్‌లో నివసిస్తున్నారు. 2007లో భారత ప్రభుత్వం ఆమెను పద్మభూషన్ అవార్డుతో సత్కరించింది. 2002లో క్రెస్ట్ అంతర్జాతీయ శాంతి బహుమతి ఆమెకు దక్కాయని తెలిపారు.

ఇలా గాంధీ మాట్లాడుతూ.. ఎమ్‌జీఎమ్ఎన్‌టీ చేపడుతున్న కార్యక్రమాలను ఆమె ప్రశంసించారు. సంస్థ సభ్యులందరూ గాంధీజీ సిద్ధాంతాలను పాటించాలని సూచించారు. భవిష్యత్ తరాలు గాంధీజి సిద్ధాంతాలను పాటించేలా ప్రతీఒక్కరూ సహకారం అందించాలని ఆమె అన్నారు. శాంతి, సత్యం, ప్రేమ, దయ, గౌరవం, సమానత్వం అనే గాంధీజీ సూత్రాలు ప్రపంపంలో ఎక్కడైనా ఆచరణీయమైన మార్గాలని ఆమె సూచించారు.

కార్యక్రమానికి విచ్చేసిన ఇలా గాంధీకి ఎమ్‌జీఎమ్ఎన్‌టీ కోశాధికారి సాల్మన్ ఫర్షోరి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి హాజరయి, గాంధీ మెమోరియల్‌ను ఆమె సందర్శించడానికి సహకరించిన టీవీ5 మీడియా, బాంబే ఫోటోగ్రఫీ, మ్యూజిక్ మస్తీ మ్యాజిక్ అండ్ వింకీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌జీఎమ్ఎన్‌టీ డైరక్టర్లు తయాబ్ కుంద్‌వాలా, జాక్ గొద్వానీతోపాటు సూరీ, హేమంత్, తన్వీర్, బెంజిర్ ఆర్ఫీ, డా. సీఆర్.రావు, ప్రో.నిరంజన్ త్రిపాఠి, ప్రో.రితూ ఖందూరి, డా. విశ్వనాథం పులిగండ్ల తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.